# EXPERIMENT –1

## వాలు తలంపై వస్తువు చలనం-1

**ఉద్దేశ్యము** : వాలు తలంపై కదిలే వస్తువు త్వరణం, వేగములను కొలుచుట.
వాలు తలంపై కదిలే వస్తువు ప్రయాణ దూరం, కాలంల మధ్య గ్రాఫ్‌ను గీయుట.

**కావలసినవి :** ఒకే పరిమాణం గల పుస్తకాలు - 6, గాజుగోళీ, స్టాప్‌వాచ్, 2 మీ. పొడవున్న ప్లాస్టిక్ గొట్టం, మార్కర్ పెన్, స్టీలుపళ్ళెం.



**సూత్రము** : వాలుతలంపై జారవిడచి వస్తువు తొలివేగం u = 0

$S = ut + \frac{1}{2}at^2$

$S = \frac{1}{2}at^2$

$2s = at^2$

త్వరణం $a = \frac{2s}{t^2}$ మరియు $V = u + at$

$V = at$ ( ce : u = 0)

**విధానము** :

- 2 మీ. పొడవున్న ప్లాస్టిక్ గొట్టమును దాని పొడవు వెంట చీల్చి వస్తువు కదిలే కాల్వ వంటి మార్గం (ట్రాక్) గా చేయాలి.
- ఈ ట్రాక్‌పై మార్కర్ పెన్‌తో '0' నుండి 200 సెంమీ. ల వరకు కొలతలను గుర్తించాలి.
- ఒక చివర ఎత్తుగా ఉండేటట్లు ట్రాక్ క్రింద ఒక వైపు పుస్తకాలను పేర్చాలి.
- రెండవ చివర అంచువద్ద స్టీలు పళ్ళెంను ఉంచాలి.
- 40 సెం.మీ.ల మార్కు (s) నుండి గోళీని విడచిపెట్టి వెంటనే స్టాప్‌వాచ్‌ను ఆన్ చేయాలి.
- గోళీ నేలను చేరిన వెంటనే స్టీలు పళ్ళమును ఢీకొని శబ్దం వస్తుంది. వెంటనే స్టాప్‌వాచ్‌ను ఆపివేయాలి
- ప్రయాణించిన కాలం ($t_1$) ను పట్టికలో నమోదుచేయాలి.
- ఇదే విధంగా రెండుసార్లు చేసి $t_2$ ,$t_3$ లను కనుగొనాలి.
- సరాసరి కాలం $\frac{(t_1+t_2+t_3)}{3}$ ద్వారా గణించి పట్టికలో నమోదు చేయాలి.
- త్వరణం $a = \frac{2s}{t^2}$ , వేగం $v = at$ ద్వారా త్వరణం, వేగములను గణించి పట్టికలో నమోదు చేయాలి.
- దూరాన్ని X అక్షంపై, కాలాన్ని Y అక్షంపై తీసుకొని గ్రాఫ్‌ను గీయాలి.
- ఇదే ప్రయోగాన్ని 60, 80, 100, 120, 140, 160 సెం.మీ. ..... దూరాలకు చేయాలి.

IGNITE PHYSICS THINK BETTER ignitephysics.weebly.com

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

## పరిశీలనలు :

| క్ర.సం. | దూరం (సెం.మీ. లలో) | కాలం | | | సరాసరి కాలం ($t$) | $a = \frac{2s}{t^2}$ | v = at |
|---|---|---|---|---|---|---|---|
| | | $t_1$ | $t_2$ | $t_3$ | $\frac{(t_1 + t_2 + t_3)}{3}$ | | |
| 1. | 40 | | | | | | |
| 2. | 60 | | | | | | |
| 3. | 80 | | | | | | |
| 4. | 100 | | | | | | |
| 5. | 120 | | | | | | |
| 6. | 140 | | | | | | |
| 7. | 160 | | | | | | |

**దూరం, కాలంల మధ్య గ్రాఫ్:**




IGNITE PHYSICS * THINK BETTER * ignitephysics.weebly.com

పై పట్టికలోని అంశాల నుండి ఈ క్రింది విషయాలు పరిశీలించబడినవి.

- వాలుతలం పై వస్తువు ప్రయాణించిన దూరం పెరిగే కొలది దాని వేగం పెరుగుతుంది.
- వాలుతలంపై కదిలే వస్తువు ప్రయాణ దూరం, కాలంల మధ్య గ్రాఫ్ వక్రరేఖగా ఉండును.

## జాగ్రత్తలు :

- స్టాప్ వాచ్‌ను సరైన సమయంలో ఆన్ / ఆఫ్ చేయాలి.
- ట్రాక్ పై రీడింగులు కింద నుండి పైకి ఉండేలా, ట్రాక్ ను అమర్చాలి.
- గోళీని వదలడం, స్టాప్‌వాచ్‌ని ఆన్ చేయడం రెండూ ఒకేసారి చేయాలి.
  కనుక చాలా జాగ్రత్తగా, శ్రద్ధగా చేయాలి.

## ఫలితము :

- వాలుతలంపై కదిలే వస్తువు యొక్క త్వరణం, వేగములు కనుగొనబడినవి.
- వాలుతలంపై కదిలే వస్తువు ప్రయాణ దూరం, కాలంల మధ్య గ్రాఫ్ గీయబడినది.

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com